విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే


MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, జూలై 18 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 276


## రిజినల్ రింగ్ లైన్ ఏర్పాటు చేయండి

# రైల్వే మంత్రికి రేవంత్ వినతి

**ఢిల్లీ :** తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెకులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు 2.0 పథకం కింద అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కొత్త రైలు మార్గాలురూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు




ఇవ్వాలని కోరారు. దీంతోపాటు కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు.రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ అనుసంధానంరీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు.రైలు మార్గాలకు అనుమతి కోరిన సీఎంఇందులో భాగంగా వికారాబాద్ – కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు), కల్వకుర్తి – మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు), డోర్నకల్ – గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్ – మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2 ,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

# బండి సంజయ్‌కి మరోసారి

## సిట్ నోటీసులు విచారణ కు

**హైదరాబాద్,జులై17:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాక తరువాత ఈ కేసు విచార ణలో సిట్ మరింత దూకుడుగా ముందుకు సాగుతోంది. విచారణలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి సిట్ మరోసారి నోటీసులు పంపింది. విచార ణకు సమయం ఇవ్వాలని సిట్ అధికారులు నోటీసుల్లో కోరారు. దీంతో ఈనెల 24న విచారణకు బండి సంజయ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ లో బండి సంజయ్‌ని సిట్ అధికారులు విచారించనున్నారు.ఫోన్ ట్యాపిం గ్ కేసులో ఓ వైపు అధికారుల పాత్ర ఏ మేరకు ఉందనే అంశంపై ఆరా తీస్తూనే.. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌కు గురైన వారి నుంచి వాంగ్మూ లాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పటికే టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా సిట్ విచారణకు సాక్షిగా హాజరై వాంగ్మూలం అందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ వాంగ్మూలాన్ని సైతం అధికారులు రికార్డ్ చేయనున్నారు .బీఆర్ఎస్ హయాంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, ఫోన్ ట్యాపింగ్ కారణంగా తాము రాజకీయంగానూ నష్టపోయాయని.. గెలవాల్సిన కొన్ని సీట్లలో ఓడిపోయామనేది రాజకీయ నాయకుల వాదన. మరో కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఇదే రకమైన వాదన వినిపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీ నేతల ఫోన్లనే ఎక్కువగా ట్యాపింగ్



చేశారని ఆయన గతంలో ఆరోపించారు. త్వరలోనే సిట్ ముందుకు హాజరై వాంగ్మూలం ఇస్తానన్నారు. కేసును సీబీఐకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న బండి సంజయ్ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ కార్యక్రమాలను భగ్నం చేసేందుకు తనతో పాటు కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను నాటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని బండి సంజయ్ గతంలో ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్‌ను సాక్షిగా విచారించే అవకాశం ఉంది. బండి సంజయ్ వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది. దీనిపై ఆయన ఏమి చెబుతారు, దర్యాప్తుకు ఏవిధంగా సహకరిస్తారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# జలాలతోనే

## రాయలసీమకు సిరి : చంద్రబాబు

**కర్నూలు బ్యూరో :** జలాలతోనే రాయలసీమకు సిరి అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఅన్నారు. నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల వద్ద గురువారం హంద్రీ నీవా కు నీటి విడుదల అనంతరం అల్లూరు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఒక్క సారి అధికారమిస్తే.. ఐదేళ్లపాటు రోడ్లన్నీ గుంతలు కొట్టారు. వాళ్లు చేసిన గుంతలను నేటి వరకు పూడ్చి వేశామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తాం.. సంక్షేమం అందిస్తాం.. అని ప్రకటించిన మేరకు మాటను నిలబెట్టుకున్నా మన్నారు.పెన్షన్ పెంచడానికి గత వైసీపీ ప్రభుత్వంకు మనసు రాలేదన్నారు. ఐదేళ్లు సమయం తీసుకున్నారు. పేద కుటుంబాలకు పెద్ద




కొడుకుగా ఉంటున్నా.. పెన్షన్లను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచాం. దివ్యాంగులకు ఆరు రెట్ల మేర పెన్షన్ పెంచాం, రూ.33వేల కోట్లకు పైగా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అన్న విషయం గుర్తు చేశారు. తల్లికి వందనం చెప్పినట్టు అందరికీ ఇస్తున్నాం ..శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళు తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్ల వచ్చు అన్నారు. దేవుళ్లను కూడా అనుసంధానం చేసి.. జలహారతి ఇద్దాం.. ఈ రకమైన ప్రణాళి కలతో ముందు కెళున్నట్టు చెప్పారు. రాయల సీమ ప్రాజెక్టులను పూర్తి చేసుకోగలిగితే.. రైతుల కష్టాలు శాశ్వతంగా తొలగి పోతాయన్నారు. ఢిల్లీ లో రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చ జరిగింది. ఒక్కొక్కసారి కొన్ని ఇబ్బందులు ఉంటాయి.. రాజకీయాలు ఉంటా యి.. కానీ వీటిని అధిగమించి సమ స్యను పరిష్కరిస్తా మన్నారు. నన్ను తిట్లు తిట్టినా.. శాపనార్ధాలు పెట్టినా.. నేను మన స్సుకు తీసుకోను.. వెనకడుగు వేయను. క్లైమోర్ మైన్లే నన్నేమీ చేయలేకపోయాయి.. ఈ విమర్శ లునన్నేంచేయగలవని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఫైర్ సేఫ్టీ కోర్సులకు

### దరఖాస్తుల ఆహ్వానం

NCTT CENTRE FOR TECHNICAL TRAINING HYDERABAD
NCTT

**కాచిగూడ, జూలై 17:** ఫైం సేఫ్టీ కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సెంటర్ ఫర్ ఫైర్%ఉ% సేఫ్టీ ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్ అడపా వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.ఫైర్ సేఫ్టీ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు పేరొందిన ఎయిర్‌పో ర్టు, ఆయిల్ కంపెనీ, గ్యాస్ ఇండస్ట్రీస్, స్టార్ హోటల్స్, ఫార్మా ఇండస్ట్రీస్, రైల్వే, వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని అడపా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ అర్హులని పేర్కొన్నారు.

# సింగరేణి పీఆర్ఓకు

## జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ
- అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

**హైదరాబాద్ సింగరేణిభవన్:** సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు.'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్ ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని



వివరిస్తూ శ్రీ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పిం చారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించటంపై ఛైర్మన్ ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తన అభినం దనలు తెలిపారు.వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ

## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**న్యూఢిల్లీ, జులై 17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన (రెన్యూవబుల్ ఎనర్జీ) కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్‌నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను



అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు కేంద్రమంత్రి. కీలకమైన ప్రతిపాదనలు.

# ఆ చర్చలకు నువ్వు, నీ మామరండి..

## హరీష్‌కు టీపీసీసీ చీఫ్ ఛాలెంజ్

**హైదరాబాద్, జులై 17:** మాజీ మంత్రి హరీష్ రావుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మీడియాతో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి పెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నా రంటూ టీపీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు.సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలే



దన్నారు. మళ్ళీ సిగ్గులేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండి. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుంది' అని సవాల్ చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# జనంలోకి మావోయిస్టు నేతలు

**హైదరాబాద్, జులై 17:** తెలంగాణలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అనేక మంది మావోలు ఆయుధాలు విడిచిపెట్టి జనంలోకి వస్తున్నారు. తాజాగా రాచకొండ పోలీసుల ఎదుట ఇద్దరు కీలక మావోయిస్టు నేతలు లొంగిపోయారు. జననాట్య మండలి ఫౌండర్ సంజీవ్, ఆయన భార్య పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, దండకారణ్య ప్రాంతంలో ఈ ఇద్దరు మావోయిస్టులు పనిచేస్తున్నారు. గద్దర్‌తో పాటు జననాట్య మండలి వ్యవస్థాపకుడిగా సంజీవ్ ఉన్నారు. అలాగే దండకారణ్యం స్పెషల్ జోనల్ సెక్రెటరీగా కూడా సంజీవ్ పనిచేశారు. సంజీవ్‌తో పాటు ఆయన భార్య దీనా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిద్దరిని (గురువారం) మధ్యాహ్నం 12 గంటలకు సీపీ సుధీర్ బాబు మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. రెండు రోజుల క్రితం ఆత్రం లచ్చన్న, చౌదరీ అంకు భాయి రామగుండం పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. వారం వ్యవధిలోనే నలుగురు కీలక నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు.కాగా.. మావోయిస్టు పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా 2024, జనవరి నుంచి కేంద్ర ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో ఎంతో మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు కీలక నేతలు ఒక్కొక్కరిగా



నేలరాలుతున్నారు. దీంతో మావోయిస్టు ఉద్యమం బలహీనపడింది. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల్లో కూడా భయాందోళన నెలకొంది. దీంతో చాలా మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి. గత ఆరు నెలల్లో వందల సంఖ్యలో మావోస్టులు పోలీసులకు సరెండర్ అయ్యారు. ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 85 మంది మావోయిస్టులు హతమయ్యారు. వేల సంఖ్యలో జవాన్లు ఆపరేషన్ కగార్‌లో పాల్గొని మావోయిస్టులను మట్టుబెట్టే పనిలో ఉన్నారు. మావోయిస్టులు ఎటూ తప్పించుకోకుండా చేయడంతో పాటు వారి నివాస స్థావరాలను ధ్వంసం చేస్తున్నారు. వారికి నిలువ నీడ లేకుండా చేయడంతో ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కూడా మావోయిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్న పరిస్థితి.

# హైదరాబాద్ లో వర్షం దంచుడు

**హైదరాబాద్:** ఉదయం నుంచి ఎండతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలపై వరుణ దేవుడు కరుణించాడు .. నేటి సాయంత్రం ఒక్కసారిగా హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో వర్షం దంచికొట్టింది. ఫిల్మ్ నగర్, మణికొండ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్ పేట్, ఖైరతాబాద్, లక్డీ కా పూల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆఫీస్?లు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళుతున్న ఉద్యోగులు ట్రాఫిక్?లో చిక్కుకుపోయి నానా యాతన పడ్డారు.శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ప్రాంతాలలో కూడా వర్షం కురిసింది. కేబీఆర్ పార్క్, పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టడంతో ఫుల్ ట్రాఫిక్ జాం అయింది. వాయుగుండం కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. గురు, శుక్ర, శనివారం.. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# బనకచర్లను ఆపేందుకు

## ఎందాకైనా పోరాడుతాం.. కెటిఆర్

**సిరిసిల్ల,:** గోదావరి జలాలపై కేంద్రంలోని బీజేపీ వైఖరి చెప్పాలని, బనకచర్లపై పోరాటానికి ఎందాకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో పర్యటిం చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నీళ్లను తీసుకుపోతామంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఏపీతో చర్చల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉపసహరించుకోవాలని, ఒకవేళ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చిరించారు. తెలంగాణలో కోవర్టు పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు.బీజేపీ వైఖరి చెప్పాలిగోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సమావేశం పెట్టించింది, కమిటీ వేసేది చంద్రబాబేనని, తెలంగాణకు మళ్లీ ద్రోహం చేసేందుకు పెద్ద కుట్రే జరుగుతోందని కామెంట్ చేశారు. రేవంత్‌రెడ్డికి ఇరిగేషన్ గురించి తెలియ దని.. ఆయనకు తెలిసింది రియల్‌ఎస్టేట్, బ్లాక్ మెయిల్ దందాలేనని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాయలసీమకు కూడా ప్రయోజనం కలగాలనే ఆకాంక్షించారని .. మకూ ఒక రోజు వస్తుందని, పోలీసులకుబ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే



కేటీఆర్ హెచర్చించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఎ బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ దుర్గం శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. చంద్రబాబులా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కుట్రలు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, భయా నక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నా రని కేటీఆర్ తెలిపారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరనే విషయాన్ని గుర్తుంచు కోవాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఉద్దేశించి అన్నారు. అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని ట్వీట్ చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందనిదీనిపైపోరాడుతూనేఉంటామనితెలిపారు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శుక్రవారం, జూలై 18 2025

## మైనంపల్లి హనుమంతరావు నిద్రలేపితే బి ఆర్ ఎస్ పార్టీకి చుక్కలు చూపిస్తా మైనం పల్లి హన్మంతరావు



**మెదక్ జులై 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
బిఆర్ఎస్ నేతలు డబ్బులు ఇచ్చి యు ట్యూబ్ లలో తప్పుడు ప్రచారం చేయిస్తున్న బావ భావమర్దులకు చుక్కలు చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు హెచ్చరించారు. గురువారం మెదక్ లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడాడు. మేము ప్రజల్లో ఉండి వారి కష్ట సుఖాలు తెలుసుకుంటే బి ఆర్ ఎస్ నేతలు ఇళ్లల్లో కూర్చొని యు ట్యూబ్ ఛానెళ్లకు డబ్బులు ఇచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, ఆ పార్టీకి చెందిన నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ కు ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నదన్న భయంతో సెంటిమెంట్ రాజకీయాలకు కుట్ర చేస్తున్నారని, ప్రాంతం, కులం, మత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎలాంటి కుట్రలు చేసినా కేటీఆర్, హరీష్ రావుతో వారి కుటుంబానికి చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు. మీడియా పై దాడులు కూడా సహించేది లేదని, మరో సారి మీడియా జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. బీఆర్ఎస్ కు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు మెదక్ లో వ్యాపారానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని, షాపింగ్ మాల్ కు సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు. వారి వెంట కొండన్ సురేందర్ గౌడ్, చంద్రపాల్, లక్ష్మి, లింగం, మధుసూదన్ రావు, లక్ష్మీనారాయణ, వెంకటరమణ తదితరులు ఉన్నారు."

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు



**మెదక్ జులై 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఫామ్ హౌస్లో కేసీఆర్ హాయిగా నిద్రపోతున్నాడని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మెదక్ లో గురువారం ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్ తో పాటు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు భారీగా చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. మెదక్ రాందాస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో టిపీసీసీ అధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే సీఎం అయినా కేసీఆర్ రాష్ట్రానికి వెలగబెట్టింది ఏమీ లేదన్నారు. అభివృద్ధిలో సఫలం అయ్యాడా అంటే అన్నింటా ఫెయిల్ అయి రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టడని ఆరోపించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అమ్మి చేసిన అభివృద్ధి మాత్రం ఏమీలేదన్నారు.గత ప్రభుత్వం చేసిన ఏడున్నర కోట్ల అప్పును కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తుందన్నారు. కానీ సోషల్ మీడియాలో మాత్రం లేనివి ఉన్నట్లు రాస్తున్నారని మండిపడ్డారు. ఆరు అడుగుల హరీష్ రావు కు కూడా ఏమి తెలియడం లేదన్నారు. బనకచర్ల పై కేంద్రం చెప్పిన నమ్మడం లేదన్నారు. గత ప్రభుత్వం తాకట్టు పెట్టిన నీళ్ళు వెనక్కి తెస్తుంటే నమ్మడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారికి ఎవరి మీద నమ్మకం లేదని, ప్రజల పైన కూడా నమ్మకం లేకుండా పోయిందన్నారు. వారికి డబ్బులు, ఆస్తుల మీదనే నమ్మకం తప్ప ఎవరిపైన లేదన్నారు. చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రారు.. సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ కు వస్తానన్న ఉలుకు పలుకు ఎందుకు లేదని ప్రశ్నించారు. బనకచర్ల పై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదనిప్రసక్తే లేదని ఖరాఖండిగా చెప్పారు. ఇచ్చిన మాట తో పాటు ఇవ్వని హామీలను కూడా కాంగ్రెస్ అమలు చేస్తుందని చెప్పారు.సన్న బియ్యం పంపిణీ ఆషామాషీ కాదని, గత పాలకులు కవిత ప్రమేయంతో బియ్యాన్ని విదేశాలకు పంపించారని ఆరోపించారు. రాష్ట్రంలో 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 3.10 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్రూం లు అంటూ మాయమాటలు చెప్పి ఒకరికి కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇళ్ళు మంజూరు చేస్తుందని వివరించారు. ఇచ్చి గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం కావున వచ్చే ఎన్నికల్లో 100 సెట్లు పక్కా గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల వరకు బీ అర్ ఎస్ పార్టీ రాజకీయ రంగంలో ఉందని చెప్పారు.

## సనత్ నగర్పారిశ్రామిక వాడలోని ప్లాస్టిక్ కంపెనీలో అగ్నిప్రమాదం

**సనత్‌నగర్:** పేపర్ ప్లేట్స్ ప్లాస్టిక్ తయారి కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది ఎగిసి పడుతున్న మంటలు సంఘటనా స్థలానికి 5 పైరిఇంజన్లు ..మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది..

## 6 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**హైదరాబాద్ :**పక్కా సమాచారంతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జహంగీర్ కాలని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 6 గురు పేకాట రాయుళ్ల నీ అరెస్టు చేసిన ఎల్బీనగర్ జోన్ పోలీసులు ఆర్గనైజర్ వనస్థలిపురం జహంగీర్ నగర్ కాలని కి చెందిన గోనాల నాగరాజు (32) సబ్ ఆర్గనైజర్ గోనాల హేమ్రా (22), ల తోపాటు మోతే రాజు, పిల్లికల్ల శ్రీనివాస్ (35), గుదిబండ సుధాకర్ (40), షేక్ మున్నా బాషా (40) నలుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్..వీరి వద్ద నుండి నగదు 51 వేల రూపాయలు, ప్లేయింగ్ కార్డ్స్ 2 సెట్లు, 2 మొబైల్స్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్ లో అప్పగించిన పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న వనస్థలిపురం పోలీసులు.

## పెళ్లైన నాలుగు నెలలకే.. అంబర్‌పేటలో దంపతుల ఆత్మహత్య!

**హైదరాబాద్ :** అంబర్‌పేట పీఎస్ పరిధిలో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. గోల్నాకలోని లక్ష్మీనగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పవన్ కుమావత్, అసియా హసింఖాన్‌కు నాలుగు నెలల క్రితమే వివాహమైంది. లక్ష్మీనగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గతకొద్ది రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ కారణంగానే బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారు సీలింగ్ ఫ్యాన్‌కి ఉరివేసుకుని చనిపోయినట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.?

## ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిపై బదిలి వేటు

**హైదరాబాద్ :** సీపీ కార్యాలయానికి అటాచ్..హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్కామ్ లో తలదూర్చిన ఎలక్షన్ రెడ్డి హెచ్ సి ఏ జనరల్ సెక్రెటరీ దేవరాజు అరెస్టుకు రంగం సిద్ధం చేసిన సిఐడి సిఐడి ఇస్తున్న సమాచారాన్ని ముందుగానే దేవరాజుకు చెప్పిన ఎలక్షన్ రెడ్డిసిఐడి సమాచారాన్ని ముందుగా లీక్ చేసినందుకు సస్పెన్షన్ వేటు




## మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోయారు

**హైదరాబాద్ :**మాల సంజీవ్ అలియాస్ లెంగు దాదా గా ఉన్నారు సంజీవ్ భార్య పార్వతి అలియాస్ దీనా (స్టేట్ కమిటీ మెంబర్) గా ఉన్నారు మాల సంజీవ్ 45 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్నాడు 62 సంవత్స రాలు మాల సంజీవ్ సొంత ఊరు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ నివాసి.... 1980లో పీపుల్స్ వార్‌లోని జన నాట్య మండలి లో గద్దర్ నాయకత్వంలో చేరాడు. మాల సంజీవ్, గద్దర్ నాయకత్వంలోని బృందం తో కలిసి ఇండియా లో సుమారు 16 రాష్ట్రాల్లో పర్యటించాడు పీపుల్స్ వార్ గురించి ప్రచారం చేస్తూ, ప్రజలను ఆకర్షించడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడు. గతములో గద్దర్‌కు ముఖ్య అనుచరుడిగా పనిచేశాడు. 1982 లో కరీంనగర్ హుజారాబాద్ కి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్య ను వివాహం చేసుకున్నాడు2002లో ములుగు జిల్లాలోని అయిలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో విద్య మరణించింది. 1996లో మనుగూరు దళంలో చేరి డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేశాడు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగాపదోన్నతి పొంది ఉత్తర తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ పరిధిలో పనిచేశాడు. 2003లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి బదిలీ అయ్యి, ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించాడు.సంజీవ్, దీనా హిందీ, తెలుగు, స్థానిక కోయ భాషలు నేర్చుకుని గిరిజనుల్ని మావోయిస్ట్ పార్టీ వైపు ఆకర్షించేవారు. పెరుగుల పార్వతి అలియాస్ దీనా (50 సంవత్సరాలు) స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా, పదర మండలం, వంకేశ్వరం గ్రామం నివాసి. దీనా రాష్ట్ర కమిటీ సభ్యురాలు , చైతన్య నాట్య మంచ సాంస్కృతిక ఉప-సమితి సభ్యురాలు గా కొనసాగారు 1992లో నల్లమల ప్రాంతంలోపీపుల్స్ వార్ గ్రూపులోని అప్పర్ ప్లాట్యూ దళంలో చేరింది. 1998లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది జన నాట్యమండలిలో పనిచేసింది. 2007లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ , ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ అయి, అక్కడ చైతన్య నాట్య మంచ లో చేరింది. 2016లో డివిజన్ కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది పరిధిలోనిలో సాంస్కృతిక ఉప-సమితి సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2018లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందిందిగతంలో ఎన్నో సార్లు కాల్పులు టైంలో వీరిద్దరూ పోలీసులు నుంచి తప్పించుకున్నారుప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా మావోయిస్టు లు న జీవన స్రవంతిలో కలుస్తున్నారు.మిగిలిన మావోయిస్ట్ లు జనజీవన స్రవంతిలోకి రావాలి అని కోరుకుంటున్నాలొంగిపోయిన వారికి ప్రభుత్వ పరంగా అన్ని పథకాలు ఇస్తాం... వారి పేరు మీద ఉన్న రివార్డ్ లను వారికే ఇస్తాం సంజీవ్ పై 20 లక్షలు రివార్డ్ ఉంది.దీన పై 20 లక్షలు రివార్డ్ ఉంది వారి పేరు పై ఉన్న రివార్డ్ లను తిరిగి వాళ్ళ కే ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం

## బోనాల పండుగ సందర్భంగా సమీక్ష సమావేశం

### - రాచకొండ సీపీ సుదీర్ బాబు



**ఎల్బీనగర్ జులై 17**
ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో బోనాల పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ లో ప్రముఖ దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో, సర్కిల్ కు సంబంధించిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది . సమావేశంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ..బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని ఆలయాల వద్ద తగిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైయినేజ్, వెలుతురు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్పొరేటర్ వెల్లడించారు వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లో ప్రతీ చర్య ముందుగానే ప్రణాళికలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఆలయాల వద్ద తాత్కాలిక తాగునీటి కౌంటర్లు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలి.రద్దీ నియంత్రణ కోసం బ్యారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు చేపట్టాలని కోరారు.బోనాల ఊరేగింపుల మార్గాల్లో రోడ్డుల మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.శానిటేషన్, కెమికల్ స్ప్రే, పారిశుధ్య సిబ్బంది సమృద్ధిగా మోహరింపు చేయాలని అన్నారు. భద్రత పరంగా పోలీస్ శాఖ జిహెచ్ఎంసి సమన్వయం తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమీక్ష ద్వారా మన్సూరాబాద్ డివిజన్ లో బోనాల పండుగకు ముందు నుంచే అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని నరసింహారెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన నక్సల్స్ కేంద్ర కమిటీ సభ్యులు




**హైదరాబాద్ జూలై 17** నిషేధిత మావోయిస్ట్ సిపిఐ పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పోలీసుల ఎదుట గురువారం లొంగిపోయారుమాల సంజీవ్ అలియాస్ లెంగు దాదా డీకే ఎస్ జెడ్ సి సెక్రటేరియట్ మెంబర్ గా ఉన్నారు సంజీవ్ భార్య పార్వతి అలియాస్ దీనా (స్టేట్ కమిటీ మెంబర్) గా ఉన్నారు.మాల సంజీవ్ 45 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్నాడు.62 సంవత్సరాలు మాల సంజీవ్ సొంత ఊరు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ నివాసి. 1980లో సిపిఐ ఎంఎల్ పీపుల్స్ వార్‌లోని జననాట్యమండలి గద్దర్ నాయకత్వంలో చేరాడు. మాల సంజీవ్, గద్దర్ నాయకత్వంలోని జే ఎన్ ఎం బృందంతో కలిసి ఇండియా లో సుమారు 16 రాష్ట్రాల్లో పర్యటించాడు సిపిఐ ఎంఎల్ పార్టీ వార్ గురించి ప్రచారం చేస్తూ, ప్రజలను ఆకర్షించడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాడు .గతములో గద్దర్‌కు ముఖ్య అనుచరుడిగా పనిచేశాడు. 1982 లో కరీంనగర్ హుజారాబాద్ కి చెందిన పంజాల సరోజ అలియాస్ విద్య ను వివాహం చేసుకున్నాడు 2002లో ములుగు జిల్లాలోని అయిలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో విద్య మరణించింది. 1996లో మనుగూరు దళంలో చేరి డివిజన్ కమిటీ సభ్యుడిగ డి వి సి ఎం పనిచేశాడు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగ ఎస్ సీఎం పదోన్నతి పొంది ఉత్తర తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ ఎన్ టి ఎస్ జెడ్ ఓ ఎసపదోన్నతి పొంది ఉత్తర తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ ) ఎన్ టి ఎస్ జెడ్ సి పరిధిలో పనిచేశాడు. 2003లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిట బదిలీ అయ్యి, సి ఎన్ ఎం ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించాడు. సంజీవ్, దీనా హిందీ, తెలుగు, స్థానిక కోయ భాషలు నేర్చుకుని గిరిజనుల్ని మావోయిస్ట్ పార్టీ వైపు ఆకర్షించేవారు. పెరుగుల పార్వతి అలియాస్ దీనా (50 సంవత్సరాలు) స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా, పదర మండలం, వంకేశ్వరం గ్రామం నివాసి. దీనా రాష్ట్ర కమిటీ సభ్యురాలు చైతన్య నాట్య మంచ్, సాంస్కృతిక ఉప-సమితి సభ్యురాలు గా కొనసాగారు 1992లో నల్లమల ప్రాంతంలో పీపుల్స్ వార్ గ్రూపులోని అప్పర్ ప్లాట్యూ దళంలో చేరింది. 1998లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది జన నాట్యమండలి లో పనిచేసింది. 2007లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ అయి, అక్కడ చైతన్య నాట్య మంచ్ లో చేరింది. 2016లో డివిజన్ కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది, పరిధిలోని సాంస్కృతిక ఉప-సమితి సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2018లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొందింది.గతంలో ఎన్నో సార్లు కాల్పులు టైంలో వీరిద్దరూ పోలీసులు నుంచి తప్పించుకున్నారుప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా మావోయిస్టు లు జన జీవన స్రవంతిలో కలుస్తున్నారు మిగిలిన మావోయిస్ట్ లు జనజీవన స్రవంతిలోకి రావాలి అని కోరుకుంటున్నాలొంగిపోయిన వారికి ప్రభుత్వ పరంగా అన్ని పథకాలు ఇస్తాం... వారి పేరు మీద ఉన్న రివార్డ్ లను వారికే ఇస్తాం సంజీవ్ పై 20 లక్షలు రివార్డ్ ఉంది.దీన పై 20 లక్షలు రివార్డ్ ఉంది వారి పేరు పై ఉన్న రివార్డ్ లను తిరిగి వాళ్ళ కే ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం

## ఎస్‌వివిఎస్ బ్రాండ్ పేరుతో కల్లు ప్యాకెట్లు

### - ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల్లో పట్టుబడిన కల్లు ప్యాకెట్లు.



**హైదరాబాద్ జూలై 17** నిత్యం ఉదయాన్నే అనేక కంపెనీలకు చెందిన పాల ప్యాకెట్లను చూస్తాం. విజయ, దొండ్ల, హెరిటేజ్ ఇలా అనేక రకాల ప్యాకెట్లు మార్కెట్లోని దుకా ణాల్లోను, హొటళ్లలో లభిస్తాయి. కాని ఒక హొటల్‌ల్లో తినుబండరాలతోపాటు ఎస్‌వివిఎస్ బ్రాండ్ పేరుతో కల్లు ప్యాకెట్లు పట్టుబడడం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిని అశ్చర్యానికి గురి చేసింది.గుండ్ల పోచంపల్లి అయోధ్యనగర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా హొటల్‌లో కల్లు అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో సీఐ సుబాష్ చందర్, బాలరాజు, ఎస్సైలు అఖిల్, రవిచంద్ర సిబ్బంది కలిసి హొటల్‌పై దాడి చేసి కల్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.శంకర్‌గౌడ్ అనే వ్యక్తి హొటల్ నడిస్తు ఉంటాడు. తన హొటల్లో తిను బండరాల తోపాటు 270 లీటర్ల కల్లు ప్యాకెట్లు లభ్యమైనట్లు సీఐ సుబాష్ చందర్ తెలిపారు.ఎస్‌వివిఎస్ కల్లు ప్యాకెట్లు ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేసి తీసుక వచ్చాయని ప్రశ్నించిన యజమాని పేరు చెప్పడం లేదు. దీంతో నిందితుడు శంకర్ గౌడ్‌తోపాటు కల్లు ప్యాకెట్లను మేడ్చల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. మల్కాజిగిరిలో పరిధిలో కల్లును అనుమతి లేకుండా అమ్మకాలు జరుపు తుండడంతో20 లీటర్ల పట్టుకొని కల్లును నేలపాలు చేసి షాద్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు. మల్కక్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సైదాబాద్ ప్రాంతంలో అనుమతి లేకుండా కల్లు అమ్మకాలు జరుపుతున్న ఇద్దరి వ్యక్తులతను ఏస్టీఎప్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి750 లీటర్ల కల్లును స్వాధీనం చేసకున్నారు. కల్లు శాంపిల్‌ను తీసుకొని, పల్లె బిక్షపతి, బోడిగే శ్రీనివాస్ గౌడ్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మిధాని ఉద్యోగులకు ప్రబోధ, పారంగత్ కోర్సుల శిక్షణ తరగతులు ప్రారంభం





**చాంద్రాయణగుట్ట,** మిశ్రు ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని)లో గురువారం జూలై-నవంబర్-2025 సెషన్ కు సంబంధించి హిందీ బోధనా పథకంలో భాగంగా ఉద్యోగుల కోసం ప్రబోధ, పారంగత్ కోర్సుల తరగతులను ప్రారంభించారు. హిందీకి భిన్నంగా ఇతర భారతీయ భాషలు మాట్లాడే అర్హత గల ఉద్యోగులను ఈ కోర్సుల కోసం ఎంపిక చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధికారి భాషా అమలు కమిటీ ఆధ్వర్యంలో అదనపు జనరల్ మేనేజర్ వి. హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ (ఇన్చార్జి సెక్యూరిటీ, క్యాంటీన్, ఈఎంఎస్, టీఅండ్) ఎంపీ రమేశ్ మాట్లాడుతూ... అర్హత గల ఉద్యోగులందరికి హిందీ భాషా శిక్షణ ఎంతో అవసరమని... ఇది కార్యాలయ సమయాల్లో, పని దినాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. హాజరు శాతం 100 శాతం ఉండేలా చూడాలన్నారు. కోర్సుకు ఎంపికైన ఉద్యోగులు హిందీ నేర్చుకొని తమ ఉద్యోగ బాధ్యతల్లో దాన్ని అన్వయించుకోవాలన్నారు. అధికారిక భాషా విభాగం, హోంమంత్రిత్వ శాఖకు చెందిన హిందీ బోధనా పథకం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. రవిచంద్రరావు మాట్లాడుతూ... హిందీ భారతదేశ అధికారిక భాష అని... కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి దీనిని అమలు చేయడం బాధ్యత అన్నారు. ఈ బాధ్యతను సజావుగా నిర్వహించేందుకు హిందీ భాష టైపింగ్, షార్ట్ హ్యాండ్ శిక్షణ అందిస్తారన్నారు. అధికారిక భాషా విభాగం హిందీని ప్రజాస్వామ్యబద్దంగా అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. హిందీ విభాగం అండ్ కార్పొరేటర్ కమ్యూనికేషన్ మేనేజర్ డాక్టర్ బి. బాలాజీ మాట్లాడుతూ.... నామినేట్ అయిన ఉద్యోగులు ప్రతి మంగళవారం, గురువారం తరగతులకు తప్పనిసరిగా హజరు కావాలన్నారు. పరీక్షలకు హాజరవడం, పరీక్షల్లో 55 శాతం కంటే ఎక్కువ మార్కులు పొందిన అభ్యర్థులకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ జూనియర్ ఎగ్జిక్యూటీవ్ డి.వి.రత్నకు మారి, జూనియర్ హిందీ అనువాదకుడు వికాస్ కుమార్ ఆజాద్, పోస్టల్ విభాగం జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
RNI NO : TELTEL/2023/88524
శుక్రవారం, జూలై 18 2025

## కారు-బైక్ ఢీ.. ఏడుగురు దుర్మరణం.




**మహారాష్ట్ర :** నాసిక్ జిల్లాలో కారు-మోటార్ సైకిల్ ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. దిండోరి పట్టణం సమీపంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. వాణి-దిండోరి రోడ్డులోని నర్సరీ సమీపంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని చెప్పారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత రెండు వాహనాలు రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడిపోయాయని.. ఆ తర్వాత వెంటనే సహాయక చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదంలో మొత్తం ఏడుగురు మరణించారని, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు చెప్పారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎరువుల కోసం రైతు డిమాండ్.. కర్రలతో కొట్టిన పోలీసులు, అతడి తల్లిపైనా దాడి




**లక్నో:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్న రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జ్ చేశారు.కాగా, ఎరువుల కోసం డిమాండ్ చేసిన ఒక రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. వారిద్దరిని బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించారు. ఇది చూసిన స్థానికులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో రైతును కర్రలతో కొట్టిన పోలీసుల ప్రవర్తనపై వెల్లువెత్తాయి.

## నిమిష ప్రియ మరణశిక్షపై స్పందించిన భారతీయ విదేశాంగ శాఖ



**న్యూఢిల్లీ:** కేరళ నర్సు నిమిష ప్రియ కు చెందిన కేసు చాలా సున్నితమైన అంశం అని, మరణశిక్షను తప్పించేందుకు ప్రభుత్వం వీలైనంత సాయం చేస్తోందని కేంద్ర విదేశాంగ ఇవాళ పేర్కొన్నది. యెమెన్ దేశస్థుడిని హత్య చేసిన కేసులో ఆ దేశం ఆమెకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈనెల 16వ తేదీన నిమిష ప్రియను ఉరితీయాల్సి ఉంది. కానీ ఆ నిర్ణయాన్ని యెమెన్ దేశం వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. నిమిష ప్రియ కేసు కోసం కొన్ని స్నేహపూర్వక దేశాలతో టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. చాలా క్లోజ్‌గా ఆ అంశాన్ని ఫాలో అవుతున్నామని, అన్ని రకాల సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థాకి అధికారులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు విదేశాంగ శాఖ వల్లడించింది.తలాల్ అబ్దో మెహదీని 2017లో హత్యచేసిన భారతీయ నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష ప్రసాదించాలని లేదా నష్టపరిహారం తీసుకోవాలని(బ్లడ్ మనీ) వస్తున్న ప్రతిపాదనలను తమ కుటుంబం అంగీకరించే ప్రసక్తి లేదని బాధిత సోదరుడు అబ్దెల్ ఫత్తా మెహదీ స్పష్టం చేశారు. షరియా చట్టం ప్రకారం ప్రతీకార న్యాయం(కిసాస్) కావాలన్న తమ డిమాండును ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. చేసిన నేరానికి నిమిషను ఉరితీయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

## గురుగ్రామ్ ల్యాండ్ కేసులో రాబర్ట్ వద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్ మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు.అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వర్రద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు.2012లో అశోక్ ఖేమ్కా అనే ఆఫీసర్ ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది.

## పాకిస్థాన్‌లో పర్యటించనున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**స్లామాబాద్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. పాకిస్థాన్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్‌లో ఆయన పాక్‌ను విజిట్ చేసే అవకాశాలు ఉన్నాయి. రెండు స్థానిక టీవీ ఛానళ్లు ఇవాళ ఈ విషయాన్ని ప్రసారం చేశాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం అమెరికా అధ్యక్షుడు పాక్‌లో పర్యటించారు. 2006లో ఆనాటి అధ్యక్షుడు జార్జ్ బుష్ ఆ దేశాన్ని విజిట్ చేశారు. అయితే ట్రంప్ రాకపై తమకు సమాచారం లేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడించారు.

# 125 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్


## ఎన్నికల వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన



**బీహార్:** బీహార్ లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతు న్నాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని భావి స్తోంది. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాల జల్లు కురిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు, పింఛన్లు వంటి కీలక హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం నితీశ్ కుమార్ మరో కీలక పథకాన్ని ప్రకటించారు.125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడి ంచారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చినప్పటి నుంచి అందుబాటు ధరల్లోనే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకూ ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవ సరం లేదని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ లెక్కన జులై నెల కరెంటు బిల్లు సైతం చెల్లించాల్సిన అవ సరం లేదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీత పారాయణం

**- ఆదేశాలు జారీ చేసిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం**




**ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ :** ఇకపై అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీత పారాయణం తప్పనిసరి అని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం భగవద్గీత శ్లోకాలను పారాయణం చేయాలని విద్యార్థులను ఆదేశి ంచారు. ప్రతిరోజూ ఒక శ్లోకం పారాయణం చేయడమే కాకుండా ఒక శ్లోకాన్ని వారపు శ్లోకంగా ప్రకటించి దాని అర్థాన్ని నోటీసు బోర్డులో రాయాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది.శ్రీమద్ భగవద్గీత సూత్రాలు మానవ విలువలు, ప్రవర్తన, నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ సమతుల్యత, శాస్త్రీయ ఆలోచనలను ఎలా అభివృద్ధి చేస్తాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. జాతీయ విద్యా విధానం 2020 కింద భారతీయ సంప్రదాయం, జ్ఞాన వ్యవస్థ ఆధారంగా విద్యార్థులకు వివిధ విషయాలను బోధిస్తామని విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ముకుల్ కుమార్ సతి తెలిపారు. అంతకుముందు ఉత్తరాఖండ్‌లో రాష్ట్ర పాఠ్యాంశాలకు సంబంధించి జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి శ్రీమద్ భగవద్గీత, రామాయణాన్ని అందులో చేర్చాలని సూచనలు ఇచ్చారు.రాష్ట్ర పాఠ్య ప్రణాళికలో భగవద్గీత, రామాయణాన్ని కూడా చేర్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి పుస్తకాలు అందుబాటులోకి వస్తాయి. ఉత్తరాఖండ్ మదర్సా విద్యా బోర్డు చైర్మన్ ముఫ్తీ షామూన్ ఖాస్మీ ప్రభుత్వ చొరవను స్వాగతిస్తూ పాఠశాలల్లో భగవద్గీత, రామాయణాన్ని బోధించడం, వాటిని ప్రజలకు పరిచయం చేయడం చాలా మంచి విషయమని అన్నారు . రాముడు, కృష్ణుడు ఇద్దరూ మన పూర్వీకులని, ప్రతి భారతీయుడు వారి గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## మైనారిటీ ఓట్లు చీల్చేందుకే విజయ్‌కి బీజేపీ పరోక్ష మద్దతు

**- స్పీకర్ అప్పావు ఆరోపణ**



**చెన్నై:** అసెంబ్లీ ఎన్నికల్లో మైనారిటీల ఓట్లను చీల్చేందుకే కేంద్రంలోని బీజేపీ పాలకులు తమిళగవెట్రి కళగంకు మద్దతునిస్తున్నారని, ఆ పార్టీ నాయకుడు విజయ్ తల్లి క్రైస్తవురాలు కావడంతో, ఆ ఓట్లను చీల్చవచ్చునని కలలు కంటున్నారని స్పీకర్ అప్పావు విమర్శించారు. తిరునల్వేలిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శివగంగ జిల్లా తిరుభువనం ఆలయ వాచ్‌మన్ లాక్‌పడెత్‌కు నిరసనగా టీవీకే ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో విజయ్ మాట్లాడిన మూడు నిమిషాల ప్రసంగాన్ని విన్నానని,గతంలో జరిగిన లాక్‌పడెత్ కేసుకు సంబంధించి జయరాజ్ ఫెన్సిక్ కేసులో మృతి చెందిన వ్యక్తిపేరు కూడా ఆయనకు తెలియలేదని, ఆ డైలాగులు ఎవరు రాసి చదవమని చెప్పారో తెలియటం లేదన్నారు. జయరాజ్ ఫెనిక్స్ కేసును సరిగా దర్యాప్తు జరుగకపోవడంవల్లే సీబీఐ విచారణకు సీఎం స్టాలిన్ కోరారని చెప్పారు. వాచ్‌మన్ అజిత్‌కుమార్ లాక్‌పడెత్‌తో సంబంధాలున్న వారందరిపైనా కేసులు నమోదయ్యాయని, ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా అజిత్‌కుమార్ కుటుంబీకులకు భేషరతుగా క్షమాపణలు చెప్పుకున్నారని తెలిపారు.ఇటీవల టీవీకేలో ఆదాయపు పన్నుల శాఖకు చెందిన మాజీ అధికారి అరుణ్‌రాజ్ చేరడం వెనుక కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రమేయం ఉందంటున్నారని తెలిపిందన్నారు. కొన్నేళ్ల క్రితం విజయ్ నివాసాల్లో ఐటీ దాడులు జరిగినప్పుడు అరుణ్‌రాజ్ జోక్యం చేసుకుని సానుకూలంగా వ్యవహరించారని, అందువల్లే ఆయన్ని పార్టీలో చేర్చుకున్నారని అప్పావు ఆరోపించారు. ఇక పుదుచ్చేరికి చెందిన బుస్సీ ఆనంద్‌కు అమిత్‌షాతో చిరకాల సంబంధాలున్నాయని తెలిపారు. విజయ్ అడగకపోయినా ఆయనకు 'వై' కేటగిరీ భద్రత కల్పించడం, ఆయనకంటూ ప్రత్యేకంగా ఓ విమానాన్ని కూడా కొనిచ్చారని ఇదంతా కేంద్రంలోనిబీజేపీ పెద్దల చలువే ఆయన ప్రశ్నించారు.

## పామును పట్టి మెడలో వేసుకుని బైక్‌పై వెళ్లిన వ్యక్తి



భోపాల్: పాములు పట్టే వ్యక్తి ఒక ఇంట్లోకి ప్రవేశించిన పామును పట్టుకున్నాడు. దానిని మెడలో వేసుకుని బైక్‌పై వెళ్లాడు. అయితే ఆ పాము అతడ్ని కాటేసింది. పదేళ్లుగా వందలాది పాములు పట్టిన అతడు మరణించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాఘోగఢ్‌లోని కాత్రా మొహల్లా ప్రాంతానికి చెందిన 42 ఏళ్ల దీపక్ మహాబర్ పదేళ్లుగా పాములు పడుతున్నాడు. ఎవరైనా తమ ఇల్లు, షాపు లేదా కార్యాలయంలో పాము ఉందని అతడికి ఫోన్ చేయగానే అక్కడి వెళ్లేవాడు. పామును పట్టుకుని సురక్షిత ప్రాంతంలో వదిలేవాడు. ఇలా పదేళ్లకుపైగా వందల సంఖ్యలో పాములు పట్టాడు. ఎవరి నుంచి ఎలాంటి డబ్బులు తీసుకునేవాడు కాదు. ఉచితంగానే పాములు పట్టి సురక్షిత ప్రాంతంలో విడిచి పెట్టేవాడు. జేపీ యూనివర్సిటీలో పాములు పట్టే వ్యక్తిగా పాపురల్ అయ్యా డు.కాగా, జూలై 14న రాఘోగఢ్‌లోని బర్బత్‌పురాలో ఒక ఇంట్లోకి పాము ప్రవేశించినట్లు దీపక్‌కు ఫోన్ వచ్చింది. దీంతో బైక్‌పై అక్కడకు చేరుకున్నాడు. ఆ పామును పట్టుకున్నాడు. అయితే కుమారుడి స్కూల్ ముగిసే సమయం కావడంతో ఆ పామును మెడలో వేసుకుని బైక్‌పై అక్కడకు వెళ్లాడు. కుమా రుడితో కలిసి బైక్‌పై ఇంటికి చేరుకున్నాడు.మరోవైపు దీపక్ మెడలో పాము ఉండటం చూసి అతడి ఇంటి వద్ద కొందరు వీడియో రికార్డ్ చేశారు. ఆ తర్వాత మెడలో ఉన్న ఆ పాము అతడి చేతిపై కాటు వేసింది. దీంతో దీపక్ ఈ విషయాన్ని తన స్నేహితుడికి చెప్పి సహాయం కోరాడు. తొలుత రాఘోగఢ్‌లోని స్థానిక ఆసుపత్రికి అతడ్ని తీసుకెళ్లారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గుణాలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.కాగా, సోమవారం సాయంత్రం దీపక్ పరిస్థితి మెరుగుపడినట్లు కనిపించింది. దీంతో ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నాడు. అయితే ఆ రాత్రికి అతడి ఆరోగ్యం క్షీణించింది. దీంతో కుటుంబ సభ్యులు దీపక్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారుజామున అతడు మరణించాడు.పోస్ట్‌మార్టం తర్వాత దీపక్ మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమెరికాలో అలా చేస్తామంటే కుదరదు యూఎస్ ఎంబసీ వార్నింగ్




**అమెరికా :** ప్రస్తుతం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ ప్రభుత్వం అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఆ దేశానికి వెళ్లాలనుకునే వారికి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో ఎవరిపైనా దాడి చేసినా దొంగతనాలు, దోపిడీకి పాల్పడితే సదరు వ్యక్తుల వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది. నిందితులు మళ్లీ అమెరికాలో కాలు మోపేందుకు అనుమతి ఉండదని పేర్కొంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రాయబార కార్యాలయంలో ఈ హెచ్చరికలు జారీ చేసింది. దాడులు, దొంగతనాలు, దోపిడీతో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవడంతో వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది.మళ్లీ భవిష్యత్‌లో యూఎస్ వీసా పొందేందుకు అనర్హలవుతాని ఎతలిపింది. యునైటెడ్ స్టేట్స్ శాంతిభద్రతలకు విలువ ఇస్తుందని, విదేశీ సందర్శకులు అన్ని యూఎస్ చట్టాలను పాటించాలని ఆశిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెరికా నుంచి అక్రమ వలసదారులను బయటకు పంపే కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ క్రమంలో యూఎస్ రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక హెచ్చరికలు చేసినట్లుగా భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రకారం.. జనవరి 20 నుంచి ఏప్రిల్ 29 వరకు 1.42లక్షల మందిని అమెరికా నుంచి బహిష్కరించారు.అమెరికాలో దొంగతనానికి జరిమానా, జైలు శిక్ష నిబంధనలు ఉన్నాయి. యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. దొంగిలించబడిన వస్తువుల విలువ 300 డాలర్ల కంటే తక్కువగా ఉంటే నిందితుడిపై కేటగిరీ 'ఎ' నేరం కింద అభియోగాలు మోపుతారు. ఈ కేసులో 2,500 డాలర్ల వరకు జరిమానా, జైలు శిక్ష (సంవత్సరం) వరకు విధించే అవకాశం ఉంటుంది. వస్తువు విలువ 300 డాలర్ల కంటే ఎక్కువగా ఉంటే సదరు వ్యక్తిపై కేటగిరి '4) కింద అభియోగాలు మోపుతారు. 25వేల డాలర్ల జరిమానాతో పాటు ఏడాది నుంచి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ ప్రభుత్వం అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఆ దేశానికి వెళ్లాలనుకునే వారికి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో ఎవరిపైనా దాడి చేసినా దొంగతనాలు, దోపిడీకి పాల్పడితే సదరు వ్యక్తుల వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది. నిందితులు మళ్లీ అమెరికాలో కాలు మోపేందుకు అనుమతి ఉండదని పేర్కొంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో రాయబార కార్యాలయంలో ఈ హెచ్చరికలు జారీ చేసింది. దాడులు, దొంగతనాలు, దోపిడీతో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవడంతో వీసా రద్దవుతుందని స్పష్టం చేసింది.మళ్లీ భవిష్యత్‌లో యూఎస్ వీసా పొందేందుకు అనర్హలవుతాని ఎతలిపింది. యునైటెడ్ స్టేట్స్ శాంతిభద్రతలకు విలువ ఇస్తుందని, విదేశీ సందర్శకులు అన్ని యూఎస్ చట్టాలను పాటించాలని ఆశిస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెరికా నుంచి అక్రమ వలసదారులను బయటకు పంపే కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ క్రమంలో యూఎస్ రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదిక హెచ్చరికలు చేసినట్లుగా భావిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ప్రకారం.. జనవరి 20 నుంచి ఏప్రిల్ 29 వరకు 1.42లక్షల మందిని అమెరికా నుంచి బహిష్కరించారు.అమెరికాలో దొంగతనానికి జరిమానా, జైలు శిక్ష నిబంధనలు ఉన్నాయి. యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. దొంగిలించబడిన వస్తువుల విలువ 300 డాలర్ల కంటే తక్కువగా ఉంటే నిందితుడిపై కేటగిరీ 'ఎ' నేరం కింద అభియోగాలు మోపుతారు. ఈ కేసులో 2,500 డాలర్ల వరకు జరిమానా, జైలు శిక్ష (సంవత్సరం) వరకు విధించే అవకాశం ఉంటుంది. వస్తువు విలువ 300 డాలర్ల కంటే ఎక్కువగా ఉంటే సదరు వ్యక్తిపై కేటగిరి '4) కింద అభియోగాలు మోపుతారు. 25వేల డాలర్ల జరిమానాతో పాటు ఏడాది నుంచి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..